# కౌపీనపఞ్చకమ్ (యతిపఞ్చకమ్)

వేదాన్తవాక్యేషు సదా రమన్తో
భిక్షాన్నమాత్రేణ చ తుష్టిమన్తః,
అశోక మన్తఃకరణే చరన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

సదా వేదాంతవాక్యములను చింతించుచు, భిక్షాటనవల్ల లభించిన దానితో తృప్తిచెందేవారు, శోకంలేని అంతఃకరణతో చరించే కౌపీనధారులు అదృష్టవంతులు.

మూలం తరోః కేవలమాశ్రయన్తః
పాణిద్వయం భోక్తు మమన్త్రయన్తః
కన్థామివ శ్రీమపికుత్సయన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

చెట్టునీడనే ఆశ్రయంగా చేసుకుని, రెండు చేతులను భోజనపాత్రగాచేసుకుని, ఐశ్వర్యమనిన విముఖతతో వుండే కౌపీనధారులు భాగ్యవంతులు.

స్వానన్దభావే పరితుష్టిమన్తః
సుశాన్త సర్వేన్ద్రియవృత్తిమన్తః
అహర్నిశం బ్రహ్మసుఖే రమన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

ఆత్మానంద పరితృప్తులు, జితేంద్రియులు, అహర్నిశము బ్రహ్మానందమున క్రీడించే, కౌపీనధారులు భాగ్యవంతులు.

దేహాదిభావం పరివర్తయన్తః,
స్వాత్మాన మాత్మన్యవలోకయన్తః,
నాన్తం న మధ్యం న బహిః స్మరన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

దేహాత్మభావము తొలగించువారు, ఆత్మను వీక్షంచువారు, బయట, లోపల, మధ్యగల వస్తువులధ్యాస లేని కౌపీనధారులు భాగ్యవంతులు.

బ్రహ్మాక్షరం పావన ముచ్చరన్తో
బ్రహాऽహమస్మీతి విభావయన్తః,

(పఞ్చాక్షరం పావనముచ్చరన్తో
పతిం పశూనాం హృది భావయన్తః)
భిక్షాశినో దిక్షు పరిభ్రమన్తః
కౌపీనవన్త ఖలు భాగ్యవన్తః.

పవిత్రమైన ఓంకారమును ఉచ్చరించేవారు, అహం బ్రహ్మాస్మి అని బోధించువారు. (పావనమైన పంచాక్షరమహామంత్రమును ఉచ్చరించేవారు, పశుపతినాధుని పరమశివుని ధ్యానించే వారు) భిక్షాన్నము తినుచు నలుదిశలు చరించే కౌపీనధారులు అగు యతులే భాగ్యవంతులు.